విద్యార్థికి ప్రశంసాపత్రం, నగదు అందజేస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

విద్యాపరంగా జిల్లా ర్యాంకును మెరుగుపర్చాలి

• నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, జూన్ 29: విద్యాపరంగా జిల్లాను ఉన్నత స్థాయి తీసుకెళ్లాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. శనివారం పట్టణ శివారులోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో గ్రామీణ భాగస్వామ్య సంస్థ(వీఏపీ) ఆధ్వర్యంలో బాలికల విద్యను ప్రోత్సహించే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో తెలుగు మాధ్యమంలో మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన బాలికలకు ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా ర్యాంకును మరింత మెరుగుపరిచేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని చెప్పారు. అనంతరం పదో తరగతి వార్షిక ఫలితాల్లో 9.5 నుంచి 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు సంస్థ తరపున ప్రశంసపత్రంతో పాటు రూ.5వేల నగదు, రూ.20వేల బ్యాంక్ డిపాజిట్‌లు, జ్ఞాపికలు అందజేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఏపీ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేందర్‌స్వామి, సెక్రటరీ టీకేఎస్ శర్మ, డీపీఆర్‌వో రషీద్, హెచ్‌ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 196 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Mahabubnagar2 Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. ... DISPUTANT
AND
A.Rakesh Kumar & Others
... OPPONENTS No: 1 to 6
NOTICE
1. A. Rakesh Kumar, S/o. Sayulu, Age: 30 Years, Occ: SGT at ZPHS Gangapur, Emp: 2250132, R/o: H.No: 2-6-57/D/1, Singarbase, Narayanpet Dist.
2. Naresh Goud, S/o. Narayana Goud, Age: 32 Years, Occ: SGT at ZPHS Marikal, Emp: 2250170, R/o: H.No: 2-89, Balabadraipally, Kosgi, Narayanpet Dist.
3. Stheesh Kumar, S/o. Thakya Naik, Age: 29 Years, Occ: SGT at MPS, Gokulnagar, Emp: 3400499, R/o: H.No: 4-18/1, Pedda Thanda, Kesavapur, Mahabubnagar Dist.
4. V. Ravi Kumar, S/o. Bal kumar, Age: 29 Years, Occ: SGT at MPPS, Peddajatram, Emp: 3400527, R/o: H.No: 2/44,Thiparaspally, Utkoor, Narayanpet Dist.
5. V.Swetha, W/o M. Ramesh, age: 25 years,Occp: IT return surety, R/o. H.No. 2-82, Vatthugundla, Damargidda, Narayanpet Dist.
6. M.Ramesh, S/o. M.Narsappa, Age: 36 years, Occp; Regional Branch Manager KCF, R/o. H.No. 2-82, Vathugundla, Damargidda, Narayanpet Dist.
.... OPPONENTS No: 1 to 6
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 20-07-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 25-06-2024
Counsel for Disputant
Sd/- **MOHAMMED.AVEZ**
Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta,
MAHABUBNAGAR **(Cell: 9848234978)**

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT:MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 22 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Narayanpet Branch, Represented by itsLegal Officer Sri.M.Srinaiah. ... DISPUTANT
AND
Sadula Nagaraju & Others
... OPPONENTS No: 1 to 4
NOTICE
1. S.Nagaraju, S/o: S.Yaswanth, Age: 37Years, Occ: Mandal Agriculture Extension Officer at Dubbak, Emp ID: 1834156, R/o: H.No: 11-2-73/2, Bharathnagar, Siddipet Dist. Ph: 7288894337.
2. J.Ajay Kumar, S/o: Subbarayudu, Age: 50 Years, Occ: Record Asst at Govt Degree College For Women Gadwal, Emp ID: 1756495, R/o: H.No: 1-7-26/B, Bapu Nagar, Narayanpet Dist. Ph: 7286840357.
3. M.Ravinder, S/o: M.Bhanya, Age: 37Years, Occ: Agriculture Extension Officer at Grade-II at Narayanpet, Emp ID: 2249356, R/o: H.No: Devadhakunta Thanda, Uppununthala, Nagarkurnool Dist. Ph: 9963634649
4. B.Ramesh, S/o: B.Yadaiah, Age: 26Years, Occ: Agriculture Extension Officer at Narayanpet, Emp ID: 2249760, R/o: H.No: 61, Venkataramana Colony, Keshampet, Mahabubnagar Dist. Ph: 9705302545
.... OPPONENTS No: 1 to 4
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 20-07-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 25-06-2024
Counsel for Disputant
Sd/- **MOHAMMED.AVEZ**
Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta,
MAHABUBNAGAR **(Cell: 9848234978)**

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT:MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 55 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Mahabubnagar3 Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. ... DISPUTANT
AND
Syed Akram Hussian & Others
... OPPONENTS No: 1 to 4
NOTICE
1. Syed Akram Hussain, S/o: Syed Kurshid Ahmed, Age: 43 Years, Occ: IT Returns Surety, R/o: H.No: 1-1-73/4, Mothinagar, Mahabubnagar Dist. Ph: 8886358941.
2. D.Ramesh, S/o: D.Ram Chandraiah, Age: 39 Years, Occ: Attender at MPDO Office at Makthal, Emp Id: 1757623, R/o: H.No: 1-7-105/7, Boyapally Gate, Mahabubnagar Dist. Ph: 9177126222.
3. P.Ramulu, S/o: Keshavulu, Age: 47Years, Occ: Attender at Dy CEO ZP Mahabubnagar, Emp ID: 1727108, R/o: H.No: 3-125, Gangapur, Jadcherla, Mahabubnagar Dist. Ph: 9701598598.
4. Abdul Sarwar, S/o: Azeez, Age: 46 Years, Occ: JLM/OP/MBNR Town -3 at TSSPDCL, Emp Id: 01052835, R/o: H.No: 1-58, Fathepur, Mahabubnagar Dist. Ph: 6302813590.
.... OPPONENTS No: 1 to 4
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 20-07-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 25-06-2024
Counsel for Disputant
Sd/- **MOHAMMED.AVEZ**
Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta,
MAHABUBNAGAR **(Cell: 9848234978)**

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 16 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Narayanpet Branch, Represented by itsLegal Officer Sri.M.Srinaiah. ... DISPUTANT
AND
Raghavendra & Others
... OPPONENTS No: 1 to 5
NOTICE
1. Raghavendra, S/o: Erappa, Age: 40 Years, Occ: Car Driver, R/o: H.No: 1-48, Pidampally, Damargidda, Narayanpet Dist. Ph: 9885761264.
2. Mohd Abdul, S/o: Babumiya, Age: 33 Years, Occ: Police Constable, Emp:1756906, R/o: H.No:1-52, Mazid Mushrifa, Kosgi, Narayanpet Dist. Ph: 9652604996.
3. B.Balaji, S/o: B.Bal Raj, Age: 30 Years, Occ: Secondary Grade Teacher at UPS Pidimpally, Emp: 3400202, R/o: H.No: 3-6-43, Baharpet, Hanuman Temple, Narayanpet Dist. Ph: 8125193161.
4. P.Ashok Kumar, S/o: P.Anjaneyulu, Age: 31 Years, Occ: Business, R/o: H.No: 1-69, Piddampally, Malreddypally, Damargidda, Narayanpet Dist. Ph: 6300750271.
5. V.Hanumanthu, S/o:Nagappa, Age: 73Years, Occ: Agriculture Land Surety, R/o:H.No: 1-17, Piddampally, Malreddypally, Damargidda, Narayanpet Dist. Ph: 9010791284.
.... OPPONENTS No: 1 to 5
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 20-07-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 25-06-2024
Counsel for Disputant
Sd/- **MOHAMMED.AVEZ**
Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta,
MAHABUBNAGAR
(Cell: 9848234978)

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 50 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Mahabubnagar2 Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. ... DISPUTANT
AND
Katamoni Venkataiah Goud & Others
... OPPONENTS No: 1 to 5
NOTICE
1. K.Venkataiah Goud, S/o: K.Ramchandraiah, Age: 54 Years, Occ: Telugu Pundit UPS Shaikpally, GHM ZPHS Maddur, R/o: H.No: 8-1-78/F, Jagadamba Colony, Mahabubnagar Dist. Ph: 9177060638.
2. V.Vanaja, W/o: K.Venkataiah Goud, Age: 51 Years, Occ: Telugu Pundit ZPHS Maddur, R/o: H.No: 8-1-78/F, Jagadamba Colony, Mahabubnagar Dist. Ph: 9989629014.
3. V.Shailaja, D/o: Eshwarananda Goud, Age: 50 Years, Occ: Junior Telugu Pundit at ZPHS Koilkonda, R/o: H.No: 4-100/19/A/2, Santhosh Nagar Colony, Near Universal School, Yenugonda, Mahabubnagar Dist. Ph: 9550414765.
4. Brahmaiah, S/o: K.Mogulappa, Age: 44Years, Occ: SGT UPS Shaikpally, GHM ZPHS Maddur, R/o: H.No: 2-54, Chennaram, Kosgi, Narayanpet Dist. PH: 9491489375.
5. K.Mohan Goud, S/o: K.Ramchandraiah Goud, Age: 51 Years, Occ: SGT PS Karanamkunta Thanda, R/o: H.No: 4-129/4/B, Vijayapuri Colony, Uppal, Hyderabad. Ph: 8919965043.
.... OPPONENTS No: 1 to 5
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 20-07-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 25-06-2024
Counsel for Disputant
Sd/- **MOHAMMED.AVEZ**
Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta,
MAHABUBNAGAR **(Cell: 9848234978)**

ధరణి సమస్యలపై దృష్టి పెట్టండి

• వీడియో కాన్ఫరెన్స్‌లో సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
• హాజరైన కలెక్టర్ విజయేందిర బోయి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ విజయేందిర బోయి, అధికారులు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 29: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, తాసీల్దార్లతో సమీక్షించారు. ఈనెల 12 నుంచి 28వ తేదీ వరకు పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్‌పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టాపుస్తకాల డెటా కరెక్షన్, జీపీఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పుస్తకాల జారీ, నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పీపీబీ, పెండింగ్ మ్యూటేషన్, అర్బన్ లాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో 4, 194 దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించేలా చేశామన్నారు. అదేవిధంగా జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలల కోసం స్థలం గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు

మాదకద్రవ్యాల నియంత్రణకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, పాలమూర్‌ను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఎస్పీ జానకి, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణపై తీసుకోవలసిన చర్యలను ఆయా శాఖల అధికారులతో చర్చించారు. సరఫరా, వినియోగంపై పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు గట్టి నిఘా ఉంచాలన్నారు. వాటిని వినియోగించకుండా కళాశాలలు, విద్యా సంస్థలు, మెడికల్ కాలేజీల్లో కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆల్ఫోజోలం లాంటి మందులను డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే షాపుల్లో విక్రయించాలని, దీనిపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మెడికల్ షాపులను తనిఖీ చేయాలన్నారు. అనంతరం ఎస్పీ జానకి మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటామని, పోలీస్ స్టేషన్‌ల వారీగా మాదకద్రవ్యాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె వెల్లడించారు.

మౌలిక వసతులు కల్పించాలి..

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరగా పూర్తి చేయించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి వెబెక్స్ ద్వారా ఎంపీడీవో, మండల స్పెషల్ ఆఫీసర్స్, ఎంఆర్‌వో, ఎంపీవోలు, ఇంజినీర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

'రైతుబంధు'నే కొనసాగించాలి

జడ్చర్ల, జూన్ 29: జడ్చర్లలోని బాదేపల్లి సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. పీఏసీసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి(డీసీవో)పద్మ హాజరయ్యారు. రైతుబంధు పథకం అమలుపై రైతుల నుంచి సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం రైతుబంధు ఇస్తున్న విధానాన్నే కొనసాగించాలని, 10ఎకరాల వరకు వ్యవసాయం చేస్తున్న రైతులకు రైతుబంధు ఇవ్వాలని, అదేవిధంగా సాగుభూములకే ఇవ్వాలని, వెంచర్లు ఇతర వ్యవసాయేతర భూములకు ఇవ్వకూడదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్, మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, వ్యవసాయశాఖ అధికారి గోపినాథ్, పీఏసీసీఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

జడ్చర్లటౌన్, జూన్ 29 : బాదేపల్లి సింగిల్‌విండో ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం నిర్మాణం ఖర్చుల చెల్లింపుల విషయంలో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ బాదేపల్లి సింగిల్‌విండో కార్యదర్శి యాదగిరి శనివారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ప్రతులను ఆయన విలేకరులకు అందజేశారు. సింగిల్‌విండో సంఘం గోదాం నిర్మాణానికి నాబార్డు నిధులు రూ. 147,22,160, సొసైటీవాట రూ. 31,27, 281 కలిపి మొత్తం రూ. 1,78,49,441 ఖర్చులు కాగా, వీటికి సంబంధించి చెల్లింపుల ఓచర్లను ఇవ్వకుండా సింగిల్‌విండో చైర్మన్ దాటవేస్తున్నారని పేర్కొన్నారు. ఓచర్లను అడిగినందుకు తనపై కక్ష్యగట్టి నన్ను విధులకు రాకూడదని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు యాదగిరి తెలిపారు.

సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

మహ్మదాబాద్, జూన్ 29: మండల పరిధిలోని గాధిర్యాల్‌లో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటుకు శనివారం అధికారులు స్థలపరిశీలన చేశారు. గాధిర్యాల్ గ్రామానికి నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ నిర్మాణం చేయడానికి దాదాపు ఎకరా స్థలం అవసరం ఉండడంతో అధికారులు మెగా పార్కు సమీపంలో స్థల పరిశీలన చేశారు. గాధిర్యాల్ గేట్ దగ్గర ముక్క మైసమ్మ గుడి సమీపంలో మరో స్థలాన్ని పరిశీలించినట్లు అధికారులు తెలిపారు.

ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

పాలమూరు, జూన్29: మహబూబ్‌నగర్ రెగ్యులర్, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అడ్మిషన్ల గడువు ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు జూలై 31వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ తెలిపారు. ఈ నెల 30న మొదటి దశ అడ్మిషన్ల ముగింపు ఉండగా, బోర్డు ఆదేశాల మేరకు జూలై 1 నుంచి రెండోదశ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. 31వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు.

బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలి

నారాయణపేట, జూన్ 29: బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. బొగ్గు గనుల బహిరంగ వేలాన్ని నిరసిస్తూ శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, పవన్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

గనిమోనిబండలో వైద్యశిబిరం

నారాయణపేట రూరల్, జూన్ 29 : పేట మండలంలోని కోటకొండ పీహెచ్‌సీ పరిధిలోని గనిమోనిబండ, బండగొండ గ్రామాల్లో రెండు రోజులుగా నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైంది. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శృతి, అశోక్‌రాజ్, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు ఉన్నారు.

మందులు అందుబాటులో ఉంచాలి

• 'పేట' ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, జూన్ 29: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ఆదేశించారు. శనివారం పట్టణంలోని వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సిబ్బంది వివరాలు, వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమాలు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయి వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించాలని, దామరగిద్ద, ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మీ ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఎన్ పీవో శైలజ, డీఎస్‌వో పీవో రాఘవేందర్‌రెడ్డి, టీబీ పీవో సాయిరాం, వైద్యాధికారులు కీర్తి, నవనీత పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి..

సింగారం చౌరస్తా వద్ద మహాత్మా శ్రీ బసవేశ్వర విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు రవికుమార్ కోరారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో సీవీఆర్ బంగ్లాలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

నిధులు మంజూరు చేయాలని..

పట్టణంలోని శబరిపీఠం సన్నిధానంలో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ అయ్యప్ప భక్తులు శనివారం పట్టణంలోని సీవీఆర్ బంగ్లాలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

నారాయణపేటరూరల్, జూన్29: పేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ముఖ్యఅతిథిగా పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి హాజరై మాట్లాడారు. సమావేశానికి రాని అధికారులకు మెమోలు జారీ చేయాలని ఎంపీడీవోకు సూచించారు. పూర్తి నివేదికలతో హాజరుకావాలని గతంలోనే అధికారులకు సూచించినప్పటికీ, వారు కింది స్థాయి అధికారులను సమావేశానికి పంపడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదులు వస్తున్నాయని, వారు విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. అలాగే మండలంలో రైతులకు విత్తనాలు సరిగ్గా అందలేదని ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తేగా, మండలానికి అవసరమైన విత్తనాల కన్నా ఇండెంట్‌ను వ్యవసాయ అధికారులు కొంత అధికంగా పెట్టాలని ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న జీవో 69 అమలు అభినందనీయమన్నారు. అనంతరం ఈ పాలకవర్గం చివరి సమావేశం కావున ప్రజాప్రతినిధులకు కార్యాలయం తరపున పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో రసాభాస

జడ్చర్ల మున్సిపాలిటీ ఎదుట నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

జడ్చర్లటౌన్, జూన్ 29 : జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో పనులు చేపట్టకుండానే పనులు చేసినట్లు నిధులు దారిమళ్లించారని పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, కమిషనర్ రాజయ్య ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చి ఏజెండా పత్రాలను చించివేసి నిరసన తెలిపారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్‌పై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. కౌన్సిలర్లు నిరసనకు దిగటంతో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని కోరుతూ మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్లు కలెక్టర్ విజయేంద్రబోయికు ఓ పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ పరిధిలో మొత్తం 27 వార్డులు ఉండగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన మొత్తం 26 మంది కౌన్సిలర్లు ఏకమై మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమవటం చర్చనీయాంశంగా మారింది.

వెట్టిచాకిరీ చేయిస్తే చర్యలు

నారాయణపేట, జూన్ 29: మైనర్‌లచేత వెట్టిచాకిరీ చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ లింగయ్య హెచ్చరించారు. శనివారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్–10 నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, పోలీసులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. 18ఏండ్లలోపు పిల్లలు బాలకార్మికులుగా పనిచేస్తుంటే, అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. చిన్నారులను స్టేట్ హోంకు పంపుతామన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ ముస్కాన్– 10ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న, వారితో బలవంతంగా పని చేయించిన, ఒంటరిగా బాధపడుతున్న బాలలు కనిపిస్తే 1098 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ, లేబర్ ఆఫీసర్ రాజ్‌కుమార్ తదితరులున్నారు.

రైతుల అభీష్టం మేరకే రైతు భరోసా

నవాబ్‌పేట, జూన్29:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకాన్ని రైతుల అభిప్రాయం మేరకే ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ తెలిపారు. మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలో వ్యవసాయ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రైతు అభిప్రాయ సేకరణ కోసం మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.

విద్యుదాఘాతంతో కాడెద్దులు మృతి

దామరగిద్ద, జూన్ 29: విద్యుదాఘాతంతో కాడెద్దులు మృతి చెందిన ఘటన శనివారం మండలంలోని మద్దెలబీడులో చోటుచేసుకున్నది. మద్దెలబీడుకు చెందిన ఎర్ర బస్సప్ప తన కంది పొలంలో గుంటుక కొడుతుండగా పక్కనే బోరు మోటరు కోసం వేసిన సర్వీస్ వైర్ కాడెద్దులకు చుట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై కాడెద్దులు మృతి చెందాయి.

పేట విద్యార్థినికి డాక్టరేట్


పట్టా అందుకుంటున్న స్వాతి

నారాయణపేట, జూన్ 29: నారాయణపేట పట్టణంలోని మార్కెట్ ఏరియాకు చెందిన దివంగత న్యాయవాది మద్దూర్ బస్వరాజ్ కూతురు మద్దూరు స్వాతి డాక్టరేట్ సాధించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొ.శివరాజ్ వద్ద కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్‌పై ప్రావీణ్యత సాధించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో డాక్టరేట్ అందుకున్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

ఊట్కూర్, జూన్ 29: విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో ధనుంజయగౌడ్, వైద్యురాలు భవాని అన్నారు. శనివారం వైద్య సిబ్బంది, హెచ్ ఎంలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

• ఎస్పీ యోగేశ్ గౌతమ్

వన్ స్టార్ తొడుగుతున్న ఎస్పీ

నారాయణపేట, జూన్ 29: పదోన్నతి ఉత్సాహంతో పాటు బాధ్యతను పెంచుతుందని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న యాదయ్య ఏఆర్ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా శనివారం తన కార్యాలయంలో యా దయ్యకు ర్యాంక్‌వన్ స్టార్‌ను ఎస్పీ తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహ పాల్గొన్నారు.

వాహనాలను కండీషన్‌లో ఉంచుకోవాలి..

పోలీస్ వాహనాలను కండీషన్‌లో ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పెట్రోల్ కార్, ఎస్‌హెచ్‌వో పోలీసు వాహనాలను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఎస్‌బీ సీఐ రాంలాల్, ఆర్ఐ నర్సింహ, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి సత్కారం

మక్తల్, జూన్ 29: ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మక్తల్ మండ లాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మాగనూరు మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాస గృహంలో మధ్యాహ్నం 3గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు.

నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు

జడ్చర్ల, జూన్ 29: రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని జడ్చర్ల కోర్టు న్యాయమూర్తి ముదషిర్ అన్నారు. శనివారం జడ్చర్ల మండలంలోని అల్వాన్‌పల్లిలో మండల లీగల్ సేల్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి హాజరై మాట్లాడారు. ఏసమస్య ఉన్నా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి న్యాయం పొందాలన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య, జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి న్యాయవాదులు పాల్గొన్నారు.

రెండు గ్లాసుల పద్ధతి వీడాలి

మరికల్, జూన్ 29: సివిల్ రైట్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డేను గ్రామీణ గ్రంథాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై శంకరయ్య, ఆర్ఐ శ్రీశైలం మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమని, రెండు గ్లాసుల పద్ధతిని వీడాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి

భూత్పూర్, జూన్ 29 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గృహజ్యోతి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరాచారి, ఎంపీవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పీయూలో పుస్తకం విడుదల

పాలమూరు, జూన్29: పాలమూరు విశ్వవిద్యాలయంలో శనివారం ఆర్థికశాస్త్ర విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రాఘవేందర్ రచించిన బ్రేన్ డ్రేన్ మ్రైగ్రేషన్ ఎకానమి పుస్తకాన్ని పీయూ మాజీ ఉపకులపతి ప్రొ.లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి చేతులమీదుగా విడుదల చేశారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

భూత్పూర్, జూన్ 29 : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని తాసీల్దార్ రాజు హెచ్చరించారు. పట్టణ పరిధిలోని సిద్దాయపల్లి మైసమ్మకుంటలో 195సర్వే నెంబర్‌లో శనివారం ఈ స్థలాన్ని ఎవరు కబ్జా చేసిన చర్యలు తప్పవని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

ప్రైవేట్ పాఠశాలల్లో దోపిడీ అరికట్టాలి

ధన్వాడ, జూన్ 29: ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. ఫీజు నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు శనివారం ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

మూసాపేటలో తైబజార్ వేలం

మూసాపేట, జూన్ 29 : మూసాపేటలో ప్రతి మంగళవారం నిర్వహించే కూరగాయల సంత తైబజార్ వేలం శనివారం నిర్వహించారు. ముగ్గురు పోటాపోటీగా వేలంపాటలో పాల్గొనగా, గ్రామానికి చెందిన ఎండీ రఫీక్ రూ. 20,200లకు దక్కించుకున్నారు. 9నెలల పాటు తైబజార్ వసూలు చేసుకునే అర్హత ఉంటుందని పంచాయతీ కార్యదర్శి మహేందర్ తెలిపారు.

వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుంటే సీజ్

మక్తల్/మాగనూరు, జూన్ 29: నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి,మహ్మద్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. శనివారం మక్తల్ పట్టణం, మాగనూరులో వేర్వేరుగా వారు స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా, నెంబర్ ప్లేట్ లేని వాహనాల ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసింది

ధర్నా చేస్తున్న నిరుద్యోగ అభ్యర్థులు

మహబూబ్‌నగర్, జూన్ 29: ఎన్నికల్లో నిరుద్యోగుల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని నమ్మించి, హామీలు ఇచ్చి, తమను అదే ప్రభుత్వం మోసం చేసిందని నిరుద్యోగుల ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మెట్టుగడ్డలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం వద్ద నిరుద్యోగ అభ్యర్థులు నిరసన తెలిపారు. వద్దురా నాయనా.. కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేశారు. మెగా డీఎస్సీ వేయాలని, గ్రూప్ 1 , 2 పోస్టులు పెంచాలని ధర్నా చేశారు. జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేసి, ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో కోదండరాం ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.

గ్రూప్1, గ్రూప్2 పోస్టులు పెంచాలి

పాలమూరు, జూన్29: పాలమూరు విశ్వవిద్యాలయం లైబ్రరీ ఎదుట శనివారం పీయూ విద్యార్థి నాయకుడు బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాస్ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం గ్రూప్1,గ్రూప్2,మెగా డీఎస్సీలో 30వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులున్నారు.

ఐదుతరగతులు.. ఒకే ఉపాధ్యాయుడు


ఐదు తరగతులను ఒకే చోట కూర్చోబెట్టి బోధిస్తున్నఉపాధ్యాయుడు

ధన్వాడ, జూన్ 29: మండలంలోని మంత్రోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడిని నియమించారు. ఇక్కడ 60మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒకే గదిలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి, ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794